విడి పత్రిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 103226 నవంబరు 21 వ తేది 1935 గురువారము అర్ధ సం॥ చందా రూ. ౩

సంపుటము ౧౦. | తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. | సంచిక ౯౩

శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ కార్తీక బ॥ ౧౨ గురువారము. హి॥ ౧౩౫౪ ౯.

చూడగా చూడగా యిటలీ అబిసీనియా లయుద్ధములో యిటలీకి కలిగినజయములని ఆస్మారనుండియు, ఇటలీ దేశములోని రోము నగరమునుండియు, వచ్చినవార్తలలో వెల్లడిచేయబడినవాటిలో సత్తావలెనన్నట్లె ఉదుపు కనుపించు చున్నది. అందుచుగాను నవంబరు ౧౨ వ తేది నుండి ౧౮ వ తేదివరకు అస్మార, రోము, అడిస్ అబాబా నగరములనుండి వెడలిన వార్తలను పేర్చి పరిశీలనతో చూచెదము. ఇందు గమనించదగినదేమన ఒకవార్తకు మరియొకవార్త విరుద్ధముగ కనబడుచుండుటయే. కాని మొత్తము మీద పరిశీలించినచో అబిసీనియులు యిటలీవారి ముందుగతికి గట్టి ప్రతిష్టంభనమును కల్పించినట్లే కనబడును.

నవంబరు ౧౨వ తేదినాటి మరియొక యిటలీప్రభుత్వ ప్రకటన ఇటలీ సేనలు మకొలిప్రాంతమును అచినక్రీడుగ్రామమును వశపరచుకొని టకొజినని చుట్టుప్రక్కలనున్న ప్రదేశములను పట్టుకొనయత్నించుచున్నట్లును, డానకిల్ రంగమందు అవుజ్ -బీమ్ప్రాంతముపరకు వచ్చినట్లును, ఒగడేనురంగమున గొరాహె చుట్టుప్రక్కలప్రదేశమున యిటలీఅధికారమును స్థిరము చేయుటకేర్పాట్లు గావించుచున్నట్లును తెలియ చేసెను. నవంబరు ౧౩వ తేదినాటికి యిటలీ సైనికదళమొకటి డెస్సానగరము ప్రవేశించినట్లును, యింకొకదళము టకొజిప్రాంతములో నున్నట్లును, యిటలీవిమానములు డెగెబరునుండి హరారునగరమువరకువెళ్లి పరీక్షించగా అషాంగి సరస్సువద్ద అబిసీనియా సైనికదళములున్నవని కనబడినట్లును నవంబరు ౧౩ నాడు రోమునుండి వెడలిన రూటరువార్తలోగలదు. సోమాలిలాండుప్రాంతమున క్రొత్తగావేయిమంది యిటలీసైనికులు అబిసీనియా సేనలనెదిరించగా రెండవవారు ఓడిరని నవంబరు ౧౪ వ తేదినాడు యిటలీప్రభుత్వము ప్రకటించినది. అబిసీనియులు కొన్నిమరఫిరంగులను మందును వదలి పారిపోయిరట. వారిలో ౩౦౦ మంది మరణించిరట. మరణించినవారిలో ఒక డాంగ్లెయుడట. ఇటలీపక్షమున ముగ్గురు యిటలీయులు, ౧౫ మంది ఆఫ్రికాజాతీయులు మరణించిరట ముగ్గురు యిటాలియులకు ౨౦ మంది ఆఫ్రికాజాతీయులకు గాయములుతగిలెనట.

నవంబరు ౧౫వ తేది అస్మారనుండి వచ్చిన వార్తలో యిటలీసేనానియగు మరియొటగారు డానకిల్ రంగమునుండి మకొలిసమీపమున నున్న జనరల్ శాంటిని గారిని కలిసికొనుటకై పోవుచుండగా మార్గములో కొండలలో దాగియున్న ౫౦౦ మంది అబిసీనియులు వారిని హఠాత్తుగ యెదిరించిరనియు అందుమీదట అదిన మంబేరియు యుద్ధముజరిగినతర్వాత అబిసీనియులు చెదరగొట్టబడిరనియు ౫౫ మంది అబిసీనియులు మరణించిరనియుగడు ఇటలీ సైన్యములో కర్నల్ డెల్లి మరిముగుసు ఉద్యోగులు, ౨౦ మంది అస్కారిసైనికులు మరణించిరట, ౫౦ మందికి గాయములుతగిలెనట ఇకముందు మరి మిట్టిసంఘటన శాంటిని గారిని కలిసికొనలేదట. మార్గములో [illegible] యున్నారట మకొలిసమీపమున గుడారములు వేసికొని విడిసియున్న అబిసీనియా సైనికులను యిటలీసేనలు

ఇటలీసేనల ముందుగతికి ప్రతిష్టంభనము

ఇరుకు లోయలమధ్య అబిసీనీయులచే చంపబడుట

ఇటలీవారి ఆయుధశకటాదులు బురదలో దిగబడియుండుట

ఇటలీసేనల చీఫనాయకునిగూర్చి ముసొలినిగారి అసంతృప్తి క్రొత్తనాయకుని నియామకము

మొత్తము ౫౦. రాష్ట్రములు యిటలీకి యెగుమతుల నిషేధించుట ఆస్ట్రియా, జర్మనీలుకూడ ఇటలీపై ఆంక్షలను బడాయించుట

ఎదిరించినవట, విమానములనుండి బాంబులుకూడ వారిపైవేయబడెనట.

ముందు ఆలోచనలు

దక్షిణరంగమున జనరల్ గ్రాజియానిగారు బావులను స్వాధీనపరచుకొనుట ప్రధానమని భావించుచు సేనలను ముందుకునడిపించుచున్నారు. కొంతసేన బావులవద్దనే యుండబడినదిందులకే.

శాసబానెకు ౫౦ మైళ్లు దక్షిణమున నున్న గ్రాబిహారునగరముపై యిటలీ విమానములు బాంబులువేసిరనియు, అందుచే అబిసీనియా సేనలు నగరము వదలిపోయెననియు నవంబరు ౧౬వ తేదినాడు అస్మారనుండి వెడలిన రూటరువార్త తెల్పినది.

నవంబరు ౧౬వ తేది అసులనుండి వచ్చినవార్తలో యిటలీసేనలతోనున్న రూటరుప్రతినిధి రాసుకాసుగారు అబిసీనియాపక్షమువదలి యిటలీపక్షము చేరెదగాను వదంతియున్నట్లును, అందుచే రాసుసెయూముగారుఉత్తరరంగమందలి అబిసీనియా సేనల నన్నిటిని తన స్వాధీనమందే నుంచుకొనుట కేర్పాట్లు గావించుచున్నట్లును తెల్పినాడు.

అబిసీనియుల విజయములు

మకొలికి ఉత్తరమును సంకటెచరగాడిదెల పై నూరుతుపాకులు, మందు సామగ్రి యిటలీ సైనికుల శిబిరములకు తీసికొని పోవుచున్న సిబ్బందని అబిసీనియులెదిరించి. ఆసామగ్రినంతయు స్వాధీనపరచుకొనిరని నవంబరు ౧౮ వ తేదినాటి అడిసుఅబాబారూటరువార్త తెలుపుచున్నది.

స్నాగము

దక్షిణరంగమందు రాసుదెస్టాగారు గోరాహైనగరమువరకు పోయిన యిటలీసేనలను వెనుకకుండి యెన్నిరి ఇటలీ నిలిచి తిరిగి తో

ఒగడెనురంగమునుండి వెనుకకు మరలి కెన్యాసరిహద్దులోనున్న డోలో నగరమునాక్రమించు యిటలీసోమాలిలాండు ప్రక్కగా మస్తహిల (వెలిషిబెలినది సమీపమున) ప్రాంతమునకు చేరుచున్నట్లును, అబిసీనియా సేనలు జిజిగనగరము (గోరాహెకు ముందున్నది) యొక్క సంరక్షణకై గట్టి యేర్పాట్లు చేయుచున్నట్లును నవంబరు ౧౭వ తేదినాటి హరారు రూటరువార్త తెల్పినది.

ఆయుధాదుల సరఫరా

అబిసీనియాకు ఆయుధములను, రణకవచాదులను పంపరాదనియు నిషేధమున్నను [illegible] బడినసిగ్నలు సామగ్రి అబిసీనియాకు విరివిగ పంపబడుచున్నదట. ఇటీవలనే ౫ లక్షల తుపాకులు, మందుసామగ్రియు పంపబడియున్నవని నవంబరు ౧౩ వ తేదినాటి అడిసుఅబాబా రూటరువార్త తెల్పుచున్నది. ౫ లక్షల మరణవాయునిరోధకకవచములు త్వరలో దిగుమతియగునని అవార్తలోగలదు. తుపాకులు మరతుపాకులు రిపేరు చేయుట కవసరమగు యంత్రసామగ్రి ౧౨౦ కేసులలో పంపబడినది. యుద్ధరంగములకు సమీపమున నాలుగుప్రదేశములందు రిపేరుషాపులు స్థాపింపబడును. వాటిని యూరపీయులగు యింజనీరులే నిర్వహింతురు. ఇటలీసేనలు అడిసుఅబాబాకు పోవు రైలుమార్గమును వశపరచుకొన యత్నించుచుండుటచే శీఘ్రముగా అవసర సామగ్రినంతయు అడిసుఅబాబాకు చేర్చుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. సరకు చాల అధికముగనుండుటచే దానినంతయు రైల్వే ద్వారా పంపుట కష్టమగుచున్నది అందుచే కొంతలారీలలోను చేర్చబడుచున్నది లారీలు పోవుటకు క్రొత్త రోడ్లులు వేయబడుచున్నవి

* * * *

ఇదియిట్లుండ తూర్పు ఆఫ్రికాలో యిటలీ హైకమిషనరున్ను, యిటలీ సైన్యాధిపతియునగు జనరల్ డిబోనోగారిప్పుడు యిటలీకి పిలువనంపబడిరి. వారు యిటలీకి బయలుదేరుచు అడిగ్రాటులోనున్నట్లు ౧౬ వ తేదినాటి రూటరువార్త తెల్పినది. వారిస్థానములో మార్షల్ బడొగ్లియోగారు తూర్పు ఆఫ్రికాలో యిటలీకి ప్రధాన సేనానిగ నియోజించబడిరి. వారు రోమునుండి తూర్పు ఆఫ్రికాకు ౧౮ వ తేది బయలుదేరిరట. కొమార్పు యేలయని యిపుడు సందేహము. దీని విషయమై రోములో అధికారులు మకొలివిజయముతో జనరల్ డిబోనోగారు చేయవలసినపని పూర్తియయ్యెననియు, డిబోనోగారిని మార్షలుగ చేయుదురనియు, వారింతవరకు చేసినపనికి యిటలీరాజునుండి గౌరవము పొందుటకై వారు పిలిపించబడిరనియు చెప్పుచున్నారు. యుద్ధరంగమున వీరినాయకత్వమున కలిగిన ఫలితములకు యిటలీ ప్రభుత్వము డిబోనోగారికి కృతజ్ఞత తెల్పినదట డిబోనోగారి వయస్సు ౭౨ సంవత్సరములు బడొగ్లియోగారివయస్సు ౬౪ సంవత్సరములు బడొగ్లియోగారికి ఐరోపా ఖండములో సైనిక విషయములందు మంచి అనుభవముగలవారట. కొంతకాలము యిటలీ రాయబారిగ అమెరికా బ్రెజిలుదేశములందు పనిచేసిరట ఇది రోమునుండి తెలియువార్త.

కాని అడిస్ అబాబానుండి వెడలినవార్త యీ నియామకమునకేదో అంతర్భాగము చూపుచున్నది. తూర్పు ఆఫ్రికాలో యింతవరకు యిటలీసేనలకు కలిగిన విజయమునుజూచి ముసొలినిగారికి జనరల్ బోనోగారిపై అతృప్తికలిగెననియు, అందుచేతనే క్రొత్తవారు నియోజించబడిరనియు ఊహించబడుచున్నది.

౬ వారాల వ్యవధి

ఎట్లైననేమి యీమార్పుచే యుద్ధము మరి ౬ వారములవరకు ఆగవచ్చునట ఇందుకు యింకొక కారణమేమన మకొలిప్రాంతమున సేనలు ముందుకునడిచినను వారికి కావలసిన ఆయుధసామగ్రి ఆహారపదార్థములు యెన్నోమైళ్లదూరమునున్నవట. అందుచే యిప్పుడు సైనికులకు కావలసినవస్తువులు విమానములలో తేబడుచున్నవట ఈవిధమున సరకంతయు చేరుటకు ౬ వారములైనను పట్టవచ్చునట.

మకొలిలో యీ విధముగ యిటలీ సేనలు ముందుకునడువ వీలులేనపుడు గాని దక్షిణమునను నిల్చియున్నది. గోరాహె పట్టుబడినపిమ్మట యిటలీసేనలు త్వరితగతిని ముందుకు నడచుచున్నటు వార్తవచ్చెనేగాని కొన్ని దళములు మాత్రమే హావాసునదిమీదుగ వచ్చుచున్నట్లును జనరల్ గ్రాజియానిగారి సేన యంతయు గోరాహె ప్రాంతమందే నిలిచియున్నట్లును అస్మారనుండి నవంబరు ౧౭వ తేదినాడు వెడలిన రూటరువార్త తెల్పుచున్నది.

అయితే బడొగ్లియోగారిక్రింద యీ మందగతితప్పునని ఆశించుచున్నారు. ముందుగా రోడ్లువేసిన తర్వాతనే సేనలు కదులుపద్ధతి యీతరవాలుండునట ఈడూహా యెట్లుసాగునో మున్ముందు గాని తెలియకున్నది

—

హరిజనులకు దేవాలయ ప్రవేశము

పిల్లాయపల్లి (సర్పిఖాను ముబారక్) ఆది హిందువులు తమ నిశానీలుగల యీక్రింది ప్రకటనను పంపినారు:—

యువసంవత్సర కార్తీక బహుళ పాడ్యమి సోమవారము రంగనాయకుల స్వామి ఉత్సవము రోజున ఆదిహిందు హరిజనబాలురకు పూలహారములువేసి దేవాలయములోనికి రానిచ్చి పూజలువగైరా సల్పి అంటుభేదము లేకుండా హరినామ సంకీర్తనలతో గ్రామమంతా పూరేగింపుచేసి మమ్మానందింపజేసినందుకు సంతోషపూర్వకముగా వందనములు చేయుచున్నాము. మాబోటి నిరుపేదలయందు యెంతో కృషి సల్పుచుండిన వీరారెడ్డిగారు, గూడూరు లక్ష్మారెడ్డిగారు, సర్వారెడ్డిగారు, బాబూలాల్ జి, కృష్ణశర్మగారు, రామకృష్ణశర్మగారు, యింకా గ్రామపెద్దలున్నూ యేకీభవించి హరిజన రాత్రిపాఠశాల నిర్మించి ఆ హరిజనుల విద్యాభివృద్ధులను ప్రోగుచేసి వైష్ణవమత సాంప్రదాయకులగు రంగనాయకులస్వామి పూజారులు అయిన నర్సయ్యగారిని నిర్ణయించి రు ౧౫ జీతముపై యేర్పాటుజేసి విద్య నేర్పుచున్నారు. ఈమోస్తరుగా సవరులు హరిజనులయందు దృష్టి యుంచినట్లయితే మాజాతి - ఔన్నత్యములో ఉన్నతికి రాగలదని నమ్ముచున్నాము. పైసజ్జనుల హృదయములలో ప్రేమగల్పించినది డి. వి. స్వామి జీగారే ముఖ్యులు. స్వామిజీ మాయందుజూపన చెనరుకు మాయొక్క కృతజ్ఞతలు సల్పుచున్నాము.

—

వ్యవహారిక భాష

వాఙ్మయ ప్రవాహము నెవ్వరును ఆపజాలరు. ఒకవేళ అడ్డుపెట్టినను ఆగక ప్రవహించును. కాన దీనివిషయము విమర్శించుటకు మనము పూనుకొనగూడదు. అట్టిప్రవాహావేగానికి యేవిధముగానైనను తోడ్పడవలెను.

కాలానుగుణ్యముగా వ్యవహారిక భాష "అనగా పూర్వికులు "గ్రామ్యభాష"అని వాడుకన్న భాష" గ్రాంధికముగా మారినది. పండిత పామరులు తాము సాధారణముగా గృహములలో మాట్లాడే భాషనే పద్యగద్యాత్మకవ్యాస కథాదిరచనలయందు ఉపయోగించుచున్నారు ఇది యావదాంధ్రదేశములో ప్రబలిపోయినది. దీనికెదురుచెప్పక సంతోషముతో పరిగ్రహింపవచ్చును

ఐన, మనరాయలసీమాంధ్రులు దీనికిచాలామంది శిష్టవ్యవహారిక భాషయని నామంబొసంగి, దానినే ఉత్కృష్టభాషయనితలంచి సంతృప్తి జెందుచున్నారు. తాము గృహములలో వాడేభాషతప్పయితరులు గృహములలోవాడే భాషనేకాని, కొంచెము చదువుకొననివారే కాని వాడుభాషను నీచగ్రామ్య మనియో, అశిష్టగ్రామ్యమనియో పేరిడినారు. మొత్తముమీద ఆక్కడ, విద్యార్థులు, కవులు, వ్యాసకర్తలు, కథకులు మొదలగువారును. వార్తాపత్రికలు మాసపత్రికలు మున్నగునవి జదువువారును, వాడుకగా మాట్లాడుభాషను వ్యవహారికమని వ్యవహరింతురు.

ఇక, కాకతీయాంధ్రులు, ఆంధ్ర వాఙ్మయముపై మనకేవిధమగు అధికారము లేదు. అధిక సంఖ్యాకులగు సోదరాంధ్రులు చెప్పవదేవ్వచ్చు ముఖు భాషయని తలచువారు—సంతోషముతో తాముగూడా వారి వ్యవహారికమునే వ్రాయుచు తాము వ్యవహరించుకొనుభాష సర్వాంధ్రసమాదరణీయ భాష గాదని తలచుచున్నారు. తమ వ్యవహారిక భాషను వారు నీచగ్రామ్యమనియో, అశిష్టగ్రామ్య మనియో తలచుచున్నారు. నేటి కాకతీయాంధ్ర కవుల యొక్కయు వ్యాసకర్తలయొక్కయు రచనలుజూచిన పైవిషయము తేటతెల్లమగును.

మరియు, మన సోదరాంధ్రులుగూడ కాకతీయాంధ్ర వ్యవహారిక భాషను అశిష్ట గ్రామ్యభాషగా మాటలాడు. చివరికి. ఇక్కడ విద్యాధికులు, పండితులు,శిష్టులు లేరనివారియభిప్రాయముకాబోలు. తాము వ్యవహరించునది శిష్టవ్యవహారికమయినప్పుడు, కాకతీయాంధ్రులు వ్యవహరించునది శిష్టవ్యవహారికము కాజాలనప్పుడు, కాకతీయాంధ్రులు, అశిష్టులు, అరసికులని సోదరు తలంచుచుండవలయును. సోదరాంధ్రులయెడ యింత దురభిప్రాయము నుండదగదు. ఉదాహరణముగ "వచ్చాడు, వచ్చిండు" ఈరెండిటిలో భేదము కనపడలేదు. "వచ్చినాడు"అని ఎవ్వరును వ్యవహరించుట లేదుకదా! అటువంటి సమయములో "వచ్చిండు"అనిన దోష మెంతమాత్రము లేదు.

కాన కాకతీయాంధ్రేతరులకు మనవి ఏమనగా, ఇక్కడ కూడా శిష్టులున్నారని తలచుచు. ఇక్కడి వ్యవహారికముగూడా వాడదగినదనితలచుచు, ఆంధ్రదేశములో శిష్టులందరు వాడుభాషను వ్రాతలలోవాడుచు, ఏతద్భాషలో రచియింపబడిన రచనల తమ పత్రికలలో ప్రకటించుచు ఆదరించుచు, అఖిలాంధ్ర లోకమునకు మహోపకారము చేయగలరని. దీని నుండి శిష్టగ్రామ్యపదములు, వ్యవహారిక పదములు, వాఙ్మయములో పడవలెను.

సంశయనివారణ కార్యాలయము

మ. రా శ్రీ "గోలకొండ" పత్రికాధిపతిగారికి.

అయ్యా,

తమపత్రికయొక్క సంపుటము ౧౦ సంచిక ౭౫ లో రాజేంద్ర కందుకూరు యెల్లయ్యగుప్తగారు వేసిన ప్రశ్నలకు సమాధానము

౧. మత్స్య ఆసియాఖండములో "టిబెటు" అని వాడబడు ప్రదేశమునందు సృష్టించిరిగాను. సకల జగన్నిర్మాతయగు భగవానుడు అక్కడె ధునసృష్టిగా కొందరుమానవులనుసృష్టించెను.

౨. పంచభూతము లనగా మనకు అతి విచిత్రముగా కనబడు సకల చరాచరములకు కారణరూపమగు పరమాణువుల కూడిక.

౩. పృథ్వీ- అప్పు- తేజ- వాయు- ఆకాశములు పంచభూతములనేక్షు రూప-రస-గంధ స్పర్శములు పృథ్వికిని, రూప-రస-స్పర్శములు [అపః] నీటికిని- రూప- స్పర్శములు [తేజః] అగ్నికిని, స్పర్శయొక్కటే వాయువుకును, శూన్యమైకేవలము స్థలరూప (Space) మైనది ఆకాశమని తెలియవలెను

ఆర్. కే. వాసుదేవ మొదలియారు

—

కాకతీయాంధ్రులు గూడ తాము వ్యవహరించుభాషను, వ్యాసకథా రచనాదులం దుపయోగించి ఆంధ్ర దేశములో పలుతావులందలి వ్యవహారిక శిష్ట గ్రామ్యపదముల నిఘంటువులో కెక్కించగలరని నమ్ముచున్నాను.

ఇట్లు

—వివిధప్రాంత వ్యవహారిక భాషా సేవకుడు.

—

దారా—మెప్పు—దానం!

నిర్మాణ శాఖామంత్రులగు శ్రీ రాజా రాజ్యంత వ్యాధ్య బహద్దరువారు దారాపై మెప్పుసంగతి ప్రియుంటిరిగదా!

౩ వ రోజు, శ్రీనాదు నవాబు అలీనవాబ్ జంగు బహద్దర, మిస్టర్ గోపాల్ గార్లతో సహా సాయంకాలము ౬ గం|| కు నిజాంసాగరు చేరిరి. అక్కడ, ముఖ్యాంశాలిస్టర్లతో ఆనాట్రి నిడిచి, ౪ వ ౧౫-౪-౪౩ నిజామాబాదుచేరిరి. అక్కడ రాజాగారు స్థానికాధికారులకు, సాహుకార్లకు, న్యాయవాదులకు దర్శనమిచ్చిరి. సాయంత్రము ౪ గంటలకు మొన్ననే స్థాపించబడిన "ఉస్మానియా గ్రంథాలయము"ను దర్శించిరి. గ్రంథాలయ భవనము కట్టించినందులకు శ్రీ కోమకొండ రాజాగారిని మెచ్చుకొని, స్వయం గొప్పమొత్తమును పుస్తకముల కొరకు దానముచేసిరి. అంతే "శ్రీస్వామి బహద్దరుగారికి గ్రంథాలయమన్న ప్రీతి మెండు. వీరికవ ఒక అనాధగ్రంథాలయముగలదు. అందు ౨౦౦౦౦ పుస్తకములుగలవు. భారతదేశములోని శ్వేతపనివానిలో నొకపై రాణించుచున్న"దని చెప్పుచు గులాం అహమదు సా|| వకీలు రాజాగారి సహాయమునకై ఇందూరు పురవాసుల తరఫున కృతజ్ఞతచూపిరి. రాజావారిని పుష్పమాలాలంకృతులజేసి ఛాయాచిత్రము తీయబడెను.— అక్కడినుండి జూబిలీ స్మారకముగా నర్సాగౌడుగారు కట్టించిన "ప్రసవమందిరము"ను దర్శించి ఆనందించిరి. వీరిరాక గ్రంథాలయమువకు శుభదినముగా నెంచబడుటయేగాక, ఇందూరువాసులకు వీరిపై శ్రద్ధాభక్తులు కలిగెను.

ఒకని ఆత్మహత్య

పోలీసుఉద్యోగుని చర్యలు భరింపలేకయని అతనిభార్య వాఙ్మూలము

ఒకడు బెల్లములో విషముకలిపి ఒకపిల్లవానికి తినిపించప్రయత్నించిన నేరమునపోలీసువారిచే పట్టబడెను. ఆబెల్లమునుగూడ పోలీసువారు హస్తగతము చేసుకొనిరి. ఈసంగతిరెండ్రోజుల వారమురోజులకు నేరస్థుడు బావిలోపడి చచ్చెను. వానిభార్య ఇచ్చిన వాఙ్మూలమువలన "ఒక పోలీసుఉద్యోగుని చర్యల భరింపలేనందున ఆత్మహత్య గావించుకొనెనని" తెలియుచున్నది. స్థానిక పోలీసువారు నిజమగుసంగతుల నరయుటకు ప్రయత్నించుచున్నారు.

ఉద్యోగభ్రష్టుడైన సేగేదారు

పైయధికారియొక్క ఆకస్మిక పరిశీలనాఫలము.

బీదరుజిల్లాలోని నారాయణఖేడు ఖజానాను, అందుకుసంబంధించిన అధికారుడు అకస్మాత్తుగా తనిఖీచేసి పంపిన రిపోర్టుపై సాయంగా సదరుఅధికారులకు ఆజ్ఞప్రకారము సేగేదారు తనపదవినుండి తొలగింపబడెను.

భోగముస్త్రీయింట రూ ౧౨౦౦ల దొంగతనము

గుల్బర్గాలో సుందరాబాయి అను భోగముస్త్రీయింట రూ ౧౨౦౦ దొంగతనము జరిగినది. పోలీసు విచారణలు జరుగుచున్నవి.

గ్రామ సమాచారములు

న్యాయవాదుల సంఘస్థాపన

హుజూరాబాదు కరీంనగరు జిల్లాలోనిది. ఇది డివిజను ఆఫీసుల కేంద్రస్థానము. న్యాయవాదులసంఖ్య బాగుగానున్నను ఇదివరకు వారి ఐక్యతకును బాగోగులకును పాటుపడు సంఘము లేకుండెను. ఈలోటుకిందటిఆదివారమునాడు తీరిపోయినది. అనగా. శ్రీయుత లక్ష్మీనరసింహాచారిగారి అధ్యక్షతన, న్యాయవాదసంఘము స్థాపింపబడినది.

రాయచూరులో ప్రదర్శనశాలలు

వర్ధోయని పౌరుల మహజర్లు

ఇదివరకే ఒక సినిమా నడచుచున్నది. ఇదే అక్కడి పౌరులకు భారమైయుండ, ఒక కార్నివల్ ఒక సర్కసు ప్రదర్శనశాల స్థాపించబడెను. ఇవి పౌరులను విలాసములకుదించి, నష్టముచేయునని కొన్ని వాడలవారు మహజర్లు కూడ పంపుకున్నారు.

పర్లిలో సుబేదారుగారు

మెదకు సుబేదారుగారు పర్లివెళ్లియుండిరి. అక్కడి క్లబ్బువారందఱు, హోటలు యజమానులు, దీపములతో రంగురంగు ఝండాలతో రాజమార్గము శృంగారించిరి. సుబేదారుగారు జూబిలి స్మారక రాజమార్గమును, సూపుడిచెల్లను, తహసీలు ఖజానాను దర్శించిరి.

ఆకస్మికమరణము

నారాయణఖేడులో శ్రీ .... రూపాయలు పట్టుచున్నవగు మా....డి తాను కాజేసెనని చెప్పుకొని ఒకని స్వాధ్యానమున జరపబడెను. కాని సలహాదరులు మాత్రము ఒప్పుకొనలేదు. ఇకటుండగ, ఒకరోజు శౌచానికి వెళ్ళినపుడు, బీడితాగుచు ప్రాణములు గోల్పోయెను. ఆకస్మికమరణము కొట్టి శవము పరీక్ష చేయబడెను. విశేషమింకా తెలియరాలేదు.

బ్రిటిషిండియాలో నిజామాంధ్రుని గౌరవము

(విలేఖరి)

నిజాం రాష్ట్రాంధ్ర దేశమునుండి కాశీకిపోయి అనేక దర్శనములందు గొప్ప పాండిత్యము సంపాదించిన శ్రీయుత చిదిరెమఠము వీరభద్రశర్మగారు రెండునెలల క్రిందట హైద్రాబాదునగరము వీడియుండిరిగదా! వారుమద్రాసునుదర్శించి అమలాపురాంధ్ర సాహిత్య పరిషత్తున సమ్మిళితులై యుపన్యసించిరి; అక్కడినుండి కలకత్తా శాంతినికేతనములద్వారా కాశి చేరినియు తిరిగి వారక్కడినుండి కార్తికబ|| ౧౦ నాడు హైద్రాబాదుకు బయలుదేర నున్నారనియు తెలియుచున్నది. వారుఅక్కడనుండి శైవ భారతభవన గ్రంథములనెల్ల తమ స్వదేశమునకు పంపుటకు రైలుఛార్జి రూ ౧౬-౦లు పట్టినదట.

స్వతంత్రము — పొందుటకు

INDEPENDENCE

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు, స్వాతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు

1. [illegible]	4. శాశ్వతోద్యోగము
2. పరంపర సేతనము	5. అందరికి ఉపయోగపడు పద్ధతులు
3. ప్రొవిడెంటు ఫండు లాభములు	6. మీ జయమునకు కావలసిన అవసరము

మీ విజయము స్థిరము

ఏలననగా:—మా పట్టాలు రద్దుకానేరవు.

శాశ్వత లాభములు ప్రతి పట్టాకునుగలవు.

స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మికప్రమాదముల వలన లాభములుగలవు.

మా నిశ్చలత్వము నిస్సందేహము.

పాలిసీలు పాలీనానాములో నివ్వబడును.

వివరములకు వ్రాయుడు —

ది స్టార్ ఆఫ్ ఇండియా ఏ. ఓజి.

అష్యూరెన్సుకంపెనీ, లిమిటెడ్

(మదరాసు)

బ్రాంచి:హనుమకొండ

పి. యస్. శాస్త్రి,

నిజాంరాష్ట్రమునకు

డివిజనల్ ఆర్గనైజర్

చతుర్థ ఆంధ్రమహాసభ

ఏర్పాట్ల విశేషములు

[స్వకీయ విలేఖరి]

సిరిసిల్ల: ౧౨-౫-౪౩

శ్రీయుతులు కె. భూమయ్య వకీలు, జె. రామరావు వకీలు, ఆర్. అనంతరావు వకీలుగారలు ౪-౫-౪౩ఫ. నాడుపర్యటనకై వెళ్లియుండిరిగదా! సుమారు ౭౦౦ రూ. విరాళములు ప్రోగు జేసుకొని ౯-౫-౪౩ ఫ. నాడు సిరిసిల్ల చేరినారు. మరల శ్రీయుతులు భూమయ్య వకీలు, జె. రామరావు వకీలుగారలు ౯-౫-౪౩ ఫ. నాడు సాయంకాలము బయలుదేరి గ్రామములకువెళ్లి ౬౦౦ రూ. విరాళములుచేసుకొని ౧౧-౫-౪౩ నాడు సిరిసిల్లచేరినారు. వీరి యవిశ్రాంత కార్యదీక్ష ప్రశంసనీయము.

ప్రభుత్వమువారితో వ్యవహారములో తాలూకాదారునుండి నిన్న లేఖవచ్చినదట. వారు సభాతేదులు ౨౦-౨౧-౨౨ బహమన్ తేదులందుచిన బాగుండునని సూచించినట్లు తెలియుచున్నది. బహుశః వారుసూచించిన తేదులే నిశ్చయింపబడవచ్చును. ప్రభుత్వ వాఙ్మయపరిశ్రమల శాఖాసెక్రటరీగారు మహాసభలో పాల్గొనుటకు క్రిందియధికారులకు ఆజ్ఞాపించినారని తెలియుచున్నది.

నాటక ప్రదర్శనములు

ఈప్రదర్శనములకొరకు ఏదేని నాటకసమాజముతో సంప్రతించి ఏర్పాట్లు జేయవలసినదిగా ఆహ్వానసంఘమువారు కేంద్రసంఘమువారిని కోరినట్లును కేంద్రసంఘమువారు సికింద్రాబాదులో యొకనాటకసమాజముతో సంప్రతించి యేర్పాట్లు చేయుచున్నట్లును తెలియుచున్నది. సాంఘికనాటకములే యుండునట. నిపుణులగు నటకులకు బహుమతులుగూడ నిస్తురని యనుకొనుచున్నారు.

వ్యాయామ పోటీలు

వీని నేర్పాటు చేయుటకు నిశ్చయించినారు. కాని ఏయేవ్యాయామములుండవలయునో ఇంకను నిర్ణయముకాలేదు. పోటీలలో గెల్చినవారికి బహుమతులిత్తురని తెలియుచున్నది. ఈవిషయమును నిర్ణయించినకరములతో త్వరలోనే నొక ప్రకటన గావింతురట.

నాగేశ్వరకృతి పూజామహోత్సవము

(ఒక విలేఖరి)

అమ్మనూరు తాలూకాలోచేరిన శివపుర కాపురస్థులగు శ్రీయుత కల్వకుంట్ల రామచంద్రరావుగారు జగిత్యాల తాలూకాలోచేరిన కోమలాపుర కాపురస్థులగు గంగాధరకవిగారు చేసిన శకుంతలనాటకము శ్రీ ఆంజనేయాంకితంబుగా కృతిగావించి ౭-౫-౪౩ ఫ|| గురువారము ౧౧-౫-౪౩ ఫ|| ల వంధుమిత్రులతో సవస్వవాద్యములతో శ్రీఆంజనేయస్వామిపూజాది కృతిపూజగావించి బ్రాహ్మణాది సమస్తవర్ణంబుల పంచపక్వాన్నంబులు తృప్తిగావించి కవిగారికి సుగంధపరిమళ వస్త్రజాలంబుల బహుమతులొసంగిరి.

శ్రీరాజరాజ నరేంద్ర గ్రంథాలయము
హనుమకొండ

—

గ్రంథసముదాయము

ఈగ్రంథ నిలయమున నిగ్రహమున్న గ్రంథసంఖ్య చాలస్వల్పముగానున్నది. ఈలోపము వారింపదలంచిన కార్యనిర్వాహక వర్గము వారి ప్రార్థనమును మహోత్సాహముతో శ్రీయుత డాక్టరు వసంతరాయంగారు ఏడుసంపుటములుగనున్న ఆంధ్రవాఙ్మయచరిత్రము. మూడు సంపుటములుగనున్న ఆంధ్రమహాభాగవతము. భాస్కరరామాయణము ఉచితముగా తెప్పించి ఈయ వాగ్దానముగావించిరి. ఓవర్సీయరు జనాబు గారు ౧౫౦ విలువగల సంస్కృత గ్రంథములను, వార్ధమాన ప్రస్తుతములు సూర్యప్రకాశరావు పంతులుగారు వారియొద్దగల కొన్ని అమూల్యగ్రంథములు, శేషాద్రిరమణకవులు రు. ౨౫ లు విలువగల గ్రంథములు నొసంగుటకు వాగ్దానములు గావించిరి. స్థానిక న్యాయవాదులగు శ్రీమంచి వెంకటరావుగారు స్వర్గీయులగు తమతండ్రిగారి జ్ఞాపకార్థము గా ఉపనిషత్తులన్నియు దెప్పించ వి.పి. రు. ౨౫ లు దయచేసిరి. త్వరలో నీగ్రంథములు నిలయము నలంకరింపగలవు. భాషాభిమానముతో మాకిట్టులతోడ్పడునట్టి భాషాప్రియులకు గ్రంథాలయపక్షమున వందనము లొనర్చుచున్నాము.

ఈ మధ్య గోలకొండపత్రికలో మా గ్రంథాలయమున పత్రికల సంఖ్య చాల తక్కువగనున్నదని స్థానికవిలేఖరి వ్రాసినంతమాత్రముననె ఆదూరదృష్టితో శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు సికింద్రాబాదునుండి ఆంధ్రభూమి మాసపత్రికను ఒకసంవత్సరమువరకు గ్రంథాలయమునకు ఉచితముగ దయచేయుదుమని తెలిపి తమభాషాభిమానమును వెల్లడించిరి. వారికి గ్రంథాలయమునుండి కృతజ్ఞతచెలుపుకొనుచున్నారము.

పత్రికలు నూతనగ్రంథములు ఈగ్రంథాలయమునకెంతయు అవసరము. ప్రకృతము కార్యనిర్వాహక వర్గమువారు మందిర ప్రాకారము. బీరువాలు ఫర్నిచరు సమకూర్చుటకై ప్రయత్నించుచున్నారు. ఆర్థికపరిస్థితులు చక్కబడినగాని గ్రంథములు పత్రికలు లేనిలోపము వారింపబడదుగాన విద్యాభిమానులగు భాషాభిమానులు ఈగ్రంథనిలయమునకు పత్రికలు తమగ్రంథములు దయచేసి సుప్రసిద్ధచారిత్రక స్థలమునందుగల ఏకైక భాషావసతియగు నీగ్రంథాలయమునకు దోడ్పడ ప్రార్థితులు.

దీపావళీ భిక్షలు

గ్రంథాలయమునకు ఆర్థికపరిస్థితులు చక్కబడుటకు దీపావళి భిక్షలకు ఇచటిస్థానిక ప్రముఖులు హనుమకొండ, వరంగల్లు నగరములలో భిక్షలకై బయలుదేరిరి. ఉపాధ్యాయులు, భాషానిలయ చరిత్రము, నెలకొల్పబడిన విధము ప్రముఖులు మిగుల ఉత్సాహముతో మాయుద్యమమునకు జయప్రదముగ తోడ్పడిరి. స్వల్పకాలములో సన్మానము గావించగా దాదాపు రు. ౭౦౦ లు విరాళముగ లభించినవి.

ఒకసంవత్సరము గ్రంథాలయమునకు కలయు నిరుపాలకోశముగాను ఉపకరణము ఇచ్చుటకు వాగ్దానము గావించినారు. దీపావళి భిక్షలవిరాళములతో నిలయమునకు ప్రాకారము ప్రబంధాలయ సేవనిమిత్తము వసతిగృహము నిర్మించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

స్థానికమగు శ్రీహనుమద్విజయ నాటకసమాజము వారు రు ౧౫౦ ల విలువగల మొత్తము విచిత్రవివాహము అను నాటకము ప్రదర్శించి నిలయమునకు దయచేసియున్నారు. కొండ్రకాలములో శ్రీశారదాసంఘము వారు ఆంధ్రకళాశాలలో ప్రదర్శించిన ఏకాదశియును సాంఘిక నాటకమును నిలయసహాయమునకు ప్రదర్శింప బాధ్యతపడిరి. ప్రయత్నములు శ్రీయూపము దాల్చుచున్నవి. శ్రీయుత మాడపాటి నరసింగరావుగారు శుక్రవారమునుండి హిందూపత్రిక, ఇలస్ట్రేటెడ్ (వీక్లియమ్సు) వేదాంతకేసరి, త్రివేణి కొన్నియాంగ్ల పత్రికలు వేపత్రికలు దయచేయుచున్నారు. పాండ్రంగి శ్రీనివాసరావుగారు భక్తప్రబోధిని మాసపత్రిక నొసంగుచున్నారు. ఈవిధముగా దీపావళీ భిక్షాప్రయత్నము జయప్రదముగా నెరవేరతోడ్పడిన స్థానికభాషాభిమానులకు కృతజ్ఞులము.

యన్. వి. సుబ్రహ్మణ్యం
కార్యదర్శి

—

"మున్నూరు" అనునది అన్వర్థము

బళ్లారి ప్రాంతసంగమునొక
ఒక వారికిత్తిరి గాథ

—


శ్రీయుత కరిపెను సోమాద్రి సత్యనారాయణరావుగారిట్లు వ్రాయుచున్నారు:

కొన్నిదినములక్రిందట శేషసుబ్బారావుగారిట్లు బళ్లారి జిల్లాయందలి కొన్ని గ్రామములలో సంచరించిని, అచ్చటియున్నూరుకాపువారు తమ సంబంధ్య చరిత్ర విషయమై యిట్లు కొంచెవినుము గా మున్నురు దుమండెను:

"విజయనగరపు (హంపి) రాజులకును, మహమ్మదీయులకును సంభవించిన సంగ్రామమునందు, విజయనగరప్రభువు మహమ్మదీయులచే చంపబడె. అతనిసైన్యమంతయు పరాజితమై పోయినపిమ్మట, తురకలు విజయనగరమును ధ్వంసము చేయబోగా - పూర్వమునుండియు విజయనగర పాలకులచే తెకింగిన వర్గములవారికిని, తత్పూర్వకిని కాపుగ నుపయోగించిన మూడువందలు వీరాగ్రేసరులుగల సంఘము, నిర్వికారముగా క్రమముతో తురకలసైన్యమును ధైర్యసాహసములు మిన్నుముట్టజేయుచు ప్రాణములుండునంతవరకు పోరాడి పెక్కుతురకల సంహరించి, జయాపజయములు దైవాధీనములుగాన తుదకు వీరస్వర్గమలంకరించిరి. యుద్ధమునందు తెమయేలిక చంపబడి, సైన్యమంతయు పారిపోయియుండిన సమాచారము మనకు తెలిసియుండెను. జనాభ్యస్వల్పసంఖ్యాకులగు యీమున్నూరుకాపులు ప్రఖ్యాతియుండిన సుఖములబడియుంచుచ్చు" ఆనాటి ప్రతిభావర్ణనాచక్కనిసూత్రమును నవలంబించక దానిని దూరముగా పారద్రోలి రాజభక్తి, రాజభక్తిగనబరచుటకై మీరలున్నారిశాసనము ఘోరదరాలముద్రప్పిన మురారి యామునజేరి నందున వారి విరుసమావ ధైర్యచిహ్నముగా వెల్లింతవారు మున్నూరుకాపులని పిలువబడిరి. కొలది కాలమున నమూలయావద్యులు కొందరు వారిని స్వపే దాటులకు జన్మించినవారని చెప్పకొనుచుండె, వాకొలమందుమిన్న, విజ్ఞానమును యొక్కపగ లేనికొరు వెనుకముందు, లు విచారించక అపవాదమునకు వెరచి కాపు, తోటబలిజె, తెలగాలు, మున్నూరుకాపులను సంఘీపసంఘములుగా చీలిపోయిరి. యీసంఘములన్నియు, మున్నూరుకాపు, అను పవిత్రసంఘములోనివేగాని వేరుకావు. విజయనగరరాజ్యము ఆంధ్రరాజ్యముకొంటిట్టి. ఆకాలపు సామాన్యభాష ఆంధ్రముగానుండినందున, యీసంఘమువారి మున్నూరుకాపు, అను ఆంధ్రపదనామము గన్ను వీరిభాషఆంధ్రభాషయే. మున్నూరుకాపుల పూర్వచరిత్రము ఓడ్రభాషయందు లిఖించబడియున్నదనియు, తద్గ్రంథము కొన్నిదినములకి మ్యూజియములో గలదనియు నాకు సంగతిగలదని నేనువింటిని.

ముందుగాపుకాపు మున్నూరుకాపు మహాసభయందు చరిత్రకారులు యీవిషయమును తమదృష్టిపథమునందుంచుకొనగలరని సూచించుచు విరమించుచున్నాను.

—



గోలకొండ పత్రిక

యువ సం॥ కార్తీక బ॥ ౧౨

గురువారము

పశువైద్యశాఖానివేదిక ౧౩౪౩ ఫ.

మా ప్రభుత్వమువారి పశువైద్యశాఖయొక్క ౧౩౪౩ ఫ. నివేదిక కొన్ని యితరశాఖల నివేదికలవలె గాక — నివేదన సంవత్సరము తర్వాత సంవత్సరము ముగియులోపల గాకున్నను, ఒక్కనెలమాత్రమే ఆలస్యమైనందున — మొత్తముమీద సకాలముననే వెడలినదని చెప్పదగియున్నది. ఈ కొద్దిరోజుల యాలస్యమైనను మాకు చేరుటలోనే యుండునని తలచెదము. అందుచేత నాబోవుసంవత్సరముల నివేదికలను యిప్పటికంటె త్వరగా వెలువరించుటకు ఆశాఖవారు ఉత్సహించగలరని ఆశించుచున్నాము.

మొత్తముమీద యీనివేదిక గతసంవత్సర నివేదికపై గణనీయమైన అభివృద్ధిని సూచించుచున్నది ఈ శాఖయొక్క కార్యభారము క్రమక్రమముగ హెచ్చుచున్నట్లును, ఈభారము ముఖ్యముగా పశువులసంఖ్య నధికముగా తగ్గించుఅంటువ్యాధుల నిరోధించు కార్యమందుకనబడుచున్నట్లును,అందులకు ప్రస్తుతముండు సిబ్బంది చాలనట్లును ౧౩౪౨ ఫ నివేదికయందే తెలుపబడియుండెను కాలక్రమమున యిప్పుడుండు సిబ్బందియంతయు అంటువ్యాధుల నిరోధమునకే తమ కాలమంతయు వినియోగించవలసివచ్చుననియు, అప్పుడు వ్యవసాయకుల పశువుల సామాన్యరోగముల చికిత్సకును, మేలుజాతిపశువులను ఉత్పత్తిచేయు కార్యమువిషయమున శ్రద్ధవహించుటకును క్రొత్తయేర్పాట్లు చేయవలసియుండుననియు సూచింపబడి యుండెను. కాని ప్రభుత్వమువారు దీనికి తగిన మంజూరు చేయుదురను గట్టివిశ్వాసము లేకుండుటచే కాబోలు ఆనివేదికలో లోకల్బోర్డులు ఆపూన్యాదు గట్టికొనుటకు సూచనచేయబడెను కాని ౧౩౪౩ ఫ. నివేదికలో మరకటో సాహసించి ప్రభుత్వమువారికి శాఖయొక్క సిబ్బందికి సాధనములను అభివృద్ధి చేయుటకొక స్కీము పంపక తప్పదైనది కాదు. ఈ స్కీములో ముఖ్యమైన అంశములు (౧) గ్రామజనుల కుపయోగించునట్లు నాలుగు గ్రామ పశువైద్యశాలల నేర్పరచుట, (౨) యింకను చేయ

వలసిన పరిశోధనయంతో యుండుటచే దానికగాను సిబ్బంది.

పశువైద్యశాఖలోని పరిశోధనశాఖలో పూర్వ నివేదికలోనవలె ఉపయోగకరమైన పరిశోధనలు జరిగెను. ముఖ్యముగా పేర్కొనదగినదేమనగా, "గోట్ — విరస్ — అలోన్ — వాక్సినేషన" మనిపిలువబడు పద్ధతి జరిగినందువలన "రిండర్‌పెస్ట్" అని యింగ్లీషులో అనబడు అంటువ్యాధిని నిరోధించుటకు ఇది చాల అనుకూలముగ నుండవచ్చునని ౧౩౪౨ ఫ. లో చేయబడిన పరిశోధనలవలన ఆశ యేర్పడెను ప్రస్తుతనివేదికలో ఆ ఆశ సిద్ధించునట్లు తెలిసికొనుటకు సంతోషమయ్యెడి. దీనివలన తక్కువఖర్చుతో యెక్కువఫలము కనుపించుచుండుటచే యీవాక్సినేషను పద్ధతి వేగముగ "సెరంసైమల్టేనియస్ యినాక్యులేషను" పద్ధతి స్థానము నాక్రమించుకొనుచున్నదట. ఈపరిశోధన శాఖలో యింతేగాక, క్రొత్తక్రొత్త రోగములను అనేకములనుకూర్చి పరిశోధనలు జరిగినట్లు తెలుపబడినది.

ఇక రోగశాఖను చూచుదము. ఇందు మొదటిది అంటువ్యాధులకు పశువులు బలిగాకుండ వేయబడు టీకాలు. ఈ అంటువ్యాధులందు రిండర్‌పెస్ట్ అధికముగా పశువులను బాధించుచున్నట్లు గమనించి దానివిషయమై యెక్కువ శ్రద్ధవహించుచున్నారు. ౧౩౪౩ ఫ. లో దీనినిరోధమునకై ౫౦౬౧౩ "సెరంసైమల్టేనియస్ యినాక్యులేషను" లును ౩౭౯౬౪ "గోట్ విరస్ అలోన్ వాక్సినేషను"ను వేయబడినవి. దీనికిపూర్వసంవత్సరమందు మొదటిరకము ౧౬౬౬౩ను, రెండవరకము ౩౯౯౨ను మాత్రమే వేయబడెను. ఇంతేగాదు యింకను ఇతర రోగముల నిరోధముకొరకును టీకాలు వేయబడెను. ఇట్లు మొత్తము టీకాలు వేయబడిన పశువులు మున్నగువాటి సంఖ్య ౨౧౨౪౩౫. వీటిలో ౧౯౨ మాత్రమే మరణించియుండ టీకాలు వేయబడనివి ౧౧౫౬౬౩ వరకు మరణించుటయేటీకాలవలని మంచి ఫలితమును స్పష్టముజేయుచున్నది. ౧౩౪౨ సంవత్సరము ౧౧ మంది సంచార వైద్యులు న, ౭౫ అస్పత్రులునుకలిసి ౩౬౮౯౬౦ పశువుల రోగములచికిత్సకు ఉపయోగించగా, ౧౩౪౩ ఫ లో ౧౨౨ మంది సంచారవైద్యులును ౯౧ అస్పత్రులును ౩౬౭౭౩౧ పశువుల చికిత్సకు ఉపయోగించినవి.

పశుజాత్యభివృద్ధిశాఖలో ౧౬ విత్తులబీజ... వని గుజ్జముల శాలలుండెను. వాటిలో అట్టిగుజ్జములు మొత్తము ౯౨ ఉండెను పూర్వ నివేదికలో ౩౫ ఉండెను, కాని అందులో మరణము. ముసలితనము, మార్పులవల్ల ౭ పోగా క్రొత్తగా ౫ చేర్చబడెను. గత సంవత్సరము ప్రతి ౧౦౦ మగగుజ్జములకు ౧ కి ౨౯౯ నంతమైన ఆడుగుజ్జములు ఉపయోగించుకొని యుండ యీసారి ౨౦౬౫ ఆడుగుజ్జములయ్యెను. ౧౩౪౨ ఫ. లో ౨౭౯౦ హీనజాతులకు విత్తులుడీయబడియుండ యీసారి ౫౦౬౩౯ గుజ్జములకు తీయబడినవి. గతసంవత్సరమందు వలెనే ౧౬ పశు ప్రదర్శనములు జరుపబడెను. అందు గతసంవత్సరము ౫౦౨౫ పశువులు హాజరైయుండ, నివేదన వత్సరము లో ౧౭౨౨౫ మాత్రమే (మూడవవంతు)హాజరైయుండెను. పూర్వము హాసలా ౬౦లవిలువగలబహుమతులు పంచబడియుండ ప్రస్తుత నివేదికవత్సరములో రూ ... యువగలవి మాత్రమే పంచబడెను ౧౩౪౨ ఫ అంతములో ౧౩ మేలుజాతి యెద్దులుండ ౧౩౪౩ ఫ. అంతములో ౧౪ ఉండెను. ఉద్గీరుతాలూకాలో దియోనిపశుజాతి అభివృద్ధికై ఒక నాగుచున్నది. హైద్రాబాదు నగరమందును అందుకేర్పాటు చేయబడినది. నాందేడుజిల్లాలో కాండహారుతాలూకాలోను మంచిజాతి పశువుల రక్షణకేర్పాట్లు చేయుటకై పూనుకొనబడెను. హింగోలిలో ఏకసికజాతిగొఱ్ఱెలను గూర్చి శోధించగా అవి లాభకరములుగ కనబడుటచే వాటి సంఖ్యాభివృద్ధిమార్గ మాలోచించ బడుచున్నది. పశు వైద్యాలయములున్న జిల్లాలలో నెల్లి ఆవులు ఓయబీజములు గలవా కావాయని పరీక్షించుట కేర్పాట్లు చేయబడినవి

నివేదన వత్సరములో కాళీస్థానములుపోగా మొత్తము ౧౨౪ మంది ఉద్యోగులుండిరి. పూర్వ సంవత్సరము ౧౨౧మంది. మొత్తముశాఖపై ౧౩౪౨ ఫ. ఖర్చు రూ ౪౭౨౦౭౭ లు.౧౩౪౩ ఫ ఖర్చు ౪౭౪౯౦౧ లు మన రాష్ట్రములో యెన్ని యోగ్రామాలు పశువులు ఉండ నాటికన్నిటికిని ౧౨౪ మంది యేమూలకు సరిపోవుదురు ?కనుకయీశాఖయొక్క నాజంగారు కొంతభారము లోకలుబోర్డులమీదను, మరికొంత ఆయాసంస్థానములు, జాగీర్లమీదనువిడుచుటకు యత్నించుట వారియుక్తికి నిదర్శనము. అయినను వారుచేసినట్టి యీవిధములగు ప్రార్థనలచే యెక్కువ సాధింప వీలుండునని నమ్మలేము. పరిశోధనశాఖలో కనుగొన్న అభివృద్ధివిషయములను యెప్పటికప్పుడు పశువైద్యశాఖవారు స్థానికపత్రికలందు ప్రకటించి యీరాష్ట్రప్రగ్రామజనులకు లాభము కలిగించవలెను. ఎక్కడనో ముక్తేశ్వరులోయుండు యేదో ఆంగ్లమాస పత్రికలో ప్రకటించుట మనవారలకు లాభకరముగాదు. ఇది గమనించబడుగాక!

ప్రొఫెసర్ వి. లక్ష్మీనారాయణ నాయుడుగారు భారత భీముడు

వీరు శ్రీమతి మహారాణి అదిలక్ష్మీదేవమ్మగారి (గద్వాల సంస్థానము) దక్షిణంచుటకు ఐరోపాలలో వెళ్లుచున్నారు. ప్రొఫెసరుగారు తమ యపూర్వ బలప్రదర్శనములను జూపుటకై కొలదికాలములో విదేశయాత్ర చేయనున్నారు ఈ యాత్రలో వీరికి విజయమగుగాక.

జూబిలికై పరీక్షల తేదుల పొడిగింపు

ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాల విద్యార్థుల ప్రార్థన

ఆదివారము ౫వ తై, శ్రీయుత విద్యాసాగరు బి.ఏ గారి అధ్యక్షతన, హైకళాశాల విద్యార్థులు ఒకసభ జరి రి అందు ప్రభువుగారి జూబిలీవను సరించి, పరీక్షల తేదుల పొడిగించుటకై అధికారులను వేడుకొనిరి

రిజిస్ట్రారుదఫ్తరు మొలుపలిపట్నములోకి మార్చరాదను మహజరు

నవాబు సర్ హైదరు నవాజ్‌జంగు బహాదరుగారికి లోపలిపట్టణంవారి తరఫున ఒకమహజరు ఇవ్వబడెను దఫ్తరు రజిస్ట్రేషను బల్దా, అవలిపట్నములోకి మార్పనున్నారనియు, అది తమకు ఇబ్బందికరమనియు, ఈకచేరి స్థాపించినప్పటినుండి ఇక్కడనే యుండెననియు మహజరులో విన్నవింపబడి యుండెను.

ఈ విన్నపము యొక్క ప్రతి నవాబు బహాదర్ జంగు బహదర్ గారికి అర్పింపబడెను

రెండు నిమిషాలు పట్టణంలో శాంతము

౧౧నవంబరు ౧౧ గం కు, మహాసంగ్రామ ఒపంబడిక స్మారకముగా రెండు నిముషములు పట్టణమంతే శాంతముగా నుండెను రాజమార్గములందు శాంతి నిలుపుటకు పోలీసు ప్రయత్నములు గట్టిగానుండెను

సైనంపర్యమున సెంటుజార్జిచర్చిలో, ప్రార్థనజరిగెను. అందు రెసిడెంటు బహాదరును, సైనిక రక్షక, శాఖాధికారులును, ఆంగ్లేయులును పాల్గొనిరి

బైబిల్ లోని ఒకభాగమును జదువుచు, రెసిడెంటు బహాదరుగారు, "సంగ్రామమందు చచ్చినవారందరు ప్రళయమప్పుడు లేతురు సర్వేశ్వరుడు వారివారికృషినిబట్టి కృపజూపును" అని పలకుచ్చిరి.

లాకాలేజీ విద్యార్థుల సంఘము

ప్రథమ సభ

౭ వ తై సాయంత్రము ౪ గం. లకు లాకాలేజి యూనియన్ హాలులో శ్రీ రామచంద్రనాయకు వార్లగారి అధ్యక్షతన సభ జరిగెను "దేశాభివృద్ధికి వ్యాయామము లాభదాయకము" అను విషయమై వాగ్వాదము జరిగెను. అధ్యక్షులవారి యుపసంహారముతో సభ ముగిసెను శ్రీనాయకుగారు సంఘమునకు ౫౦రూ దానము చేసిరి.

క్వెట్టా సహాయకులకు యువరాజుగారి సందేశము

గత బుధవారము, క్వెట్టా భూకంపనిధికై ప్యాలెసుటాకీసులో శ్రీ ఆజంజాబహాదరుగారి యాజమాన్యమున ఒక షో ప్రదర్శనము జరగియుండెను ఆసందర్భములో యువరాజుగారు వ్యవస్థాపకులకు ఈసంతోషదాయక సందేశమును కృపావిశేషమున దయచేసిరి

హైద్రాబాదు సికింద్రాబాదు పురవాసులు, స్త్రీల క్వెట్టా భూకంపనిధికి తోడ్పడి, అందు గరావేల కంగ్రాట్లు ఇంతవరకు ప్రోగుచేసిరి ... విజయమునకై నేను హృదయపూర్వక ధన్యవాదము లిచ్చుచున్నాను.

రెడ్డియువజనులకు టర్నరుగారి హితోపదేశము

రెడ్డియువజనసంఘ ప్రారంభోత్సవము

(స్వకీయ విలేఖరి)

తా॥ ౧౩-౧౨-౩౪ ప. సాయంత్రము ౫ గంటలకు రెడ్డిహాస్టలులో, రెడ్డి యువజనసంఘము (Y.M.R.A.) ప్రారంభోత్సవము, సర్ నిజామతుజంగు బహాదరుగారి అధ్యక్షతన, జరిగినది. నైజాంకాలేజి ప్రిన్సిపాలగు టర్నరుదొరగారు ప్రారంభోపన్యాసమిచ్చిరి. ఆయుపన్యాససారమిది.

"మాటలు పనికివచ్చునవిగావు—క్రియ కావలయును. మీకును, మాకును (వెనుకటిపెడీవారు) ఎంతో భేదమున్నది. ౫ గంటలకు, ౫ నిముషములు ముందే నేను రాజాబహాదరుగిరిరావు మొదలగువారు సభాంగణములో వచ్చియుంటిమి కాని మీరుమాత్రము హాలులో లేక యుంటిరి.

ఇట్టివిక పనికిరావు. మీదృక్పథమేమో కనుగొనుడు.

నాగరికత అభివృద్ధిలోనున్నది. జాతిసమితి యేర్పడినది. శాంతియుగము రానున్నది. ఇపుడు, ప్రజాప్రభుత్వములు స్థాపింపబడి, అధ్యక్షులు; నియంతలు యేర్పడినారు. వీరందరు, ధనాశాపీడితులు.

ఇంతకు హిందూదేశ స్థానమెట్టిది? అసహ్యకరమైనది...లక్షలకొలదియూరు ఘోషలు, మతములైన నశింపవలెను — హిందూదేశమున్న నశించవలెను.

యుద్ధముచేయుజాతి, చేయనిజాతి — యని విభజించుట తెలివిమాలిన తనము. పనపైకివచ్చినపుడు ఎవరూరకుందురు? మానవులందరును సమాన ధైర్యశాలురు.

నిరుద్యోగము, చదువుకొన్న యువకులలో నెక్కువగానున్నది. క్రియ చేయనందున ముఖ్యముగా వారికి ఆదర్శము లేనందుననే అట్లు జరుగుచున్నది.

హైద్రాబాదు యువకులారా! ఇంగ్లీషుభాషయే మిమ్ముద్రోహించును. ఇదే భాష చిన్నజాతికి, సామ్రాజ్యమిప్పించెనుగదా! ఈనీతిని హిందుస్థానీయులేల గ్రహింపరాదు? లేచునపుడు కూర్చుండునపుడుకూడా తమ మాతృభాషలద్దమువచ్చునా!

హైద్రాబాదులో హిందూమహమ్మదీయుల ఐక్యత యున్నది. ఇందువల్ల ఒక్కజాతి యేర్పడగలదు. జాతీయతభావము ఎప్పటికి మరువరాదు. పడమటినుండి నకలుచేయునపుడు వివేకముతో చేయవలెను. నాయిజ్ఞాసలలో ఒకవిద్యార్థి సిగరెటుతాగుచు టోపితీయక నేనచ్చి కుర్చీమీద కూర్చుండెను. నాకుల్లిమందెను. గద్దించిజిల్లీ నొట్టితిని. విద్య ప్రపంచజ్ఞానమును కలుగజేయుటకును, ఇతరుల అభిప్రాయములను సరిగా అవగాహనము చేసికొనుటకును ఉపకరింపవలెను నేనెంతటివాడను. నాఅభిప్రాయమెంతటిదని నిస్పృహ, నిరాశజెందునపుడే అనర్థము. భారతీయ యువకులలో ఇదేమెందు. వ్యక్తిత్వములేదు.

రెడ్డిహాస్టలు, ప్రత్యేకముగా వారితెగకొరకే. — ఐనను, ఇందులో నివాసులైన ఇతరపదురులతో కలియు అవకాశములు తప్పక కలిగింపవలెను. డాక్టరు అగ్రవేద్కరుగారితో సంభాషించితిని— కాని అసమస్య మనరాజ్యములో లేదు. నాబ్రాహ్మణమిత్రులు దాసస్వభావులు మొత్తానికి, పృథ్వీసాంతములో మనరాజ్యము, ఉదారస్వభావముగలది. నాకళాశాలలో అందరుకలిసి మెలసియుందురు. కొన్ని సూచనలు చేసి నేను ముగింతును.

ఇక్కడి వివిధసంస్థలతో అన్నివిధముల పోటీలుజేయుడు. ఇంగ్లాండులో ప్రిన్స్ఆఫ్ వేల్సుగారు, ఆమలులో పెట్టించినారు. విశ్వవిద్యాలయ విద్య సర్వప్రపంచస్థితిగతులను నేర్పునుగాని నేర్వదగినది. తృప్తిచాలచెడ్డది. ఇక్కడనూటికి ౯౦ మంది తృప్తిగలవారే. ముందంజయు అభిలాష, ఒకఆదర్శము వారి కుండకపోవుట శోచనీయము కర్మ — ఏదోనాకర్మ మానవుని వెంటనుండవలెను. కర్మఎప్పటికి స్వార్థమైనదిగ నుండరాదు. మీహాస్టలు మంచివృద్ధినందుగాక. ముందేమునిర్మాణకార్యము జేయునుగాకఅని ఆశించుచు శలవుతీసికొనుచున్నాను.

అధ్యక్షులగు సర్. నిజామతు జంగుబహాదరు గారు ఉపసంహరించుచు, టర్నరుగారి ప్రతిమాట విలువగలదనియు, నేటినుండియే మీరుఆమలులో నుంచుడనియు, ప్రతివ్యక్తికిఆదర్శముండవలయుననియు, ప్రతియువకుడు, తన్ను ఉత్తమపురుషుని గావించుకొనుప్రయత్నము చేయవలయునని బోధించుచు, రాజాబహాదరు వెంకటరామా రెడ్డిగారిని సంబోధించి ఈహాస్టలు ఉద్యమములో ముఖ్యముగా శ్రద్ధ తీసికొన్న వారికేయున్నది. హాస్టలు మంచిపేరు పొందినదని మెచ్చుకొనిరి.

అంతరాజాబహాదరుగారు, ఉపన్యాసకులు, అధ్యక్షులు, యితరకార్యములున్నను, ఆహ్వానముపై దయజేసి, నీతుల బోధించినందులకు, వెంతయు కృతజ్ఞత చెప్పిరి. ఈరెడ్డిహాస్టలులో రెడ్డేగాక, వెల్మ, కోమటి, ముసల్మాను, నాయుడులేగాక మహమ్మదీయులు గూడానున్నారు. మాదగ్గరి భోజనమున కిష్టపడినవారందరు ఇక్కడ ఉండవచ్చును. ఇక్కడ యుండిచదివిన ఎందరోవిద్యార్థులు మంచిపదవులపై నున్నారు. వీరిలో మతసమానతకలదు — ఒకరికొకరు, సహాయము జేసికొందురు, మతవైషమ్యముండ గూడదనియే నాఆశయము"! అని చెప్పిరి. అంతసభముగిసెను.

మెకంజీగారికి సెలవు

ఆరోగ్యము బాగుగాలేనందున ౬ నెలలు ఇంగ్లాండులో నుండుననియు, ౬ నెలలు హైద్రాబాదులో నుండుననియు అప్రకారము సెలవు ఇప్పించవలెననియు కోరుటచే యూనివర్సిటీ కౌన్సిలువారు అంగీకరించినారనియు, బాదుషాహుజూరుగారి అనుజ్ఞ సంపాదించినారనియు వినవచ్చుచున్నది.

శ్రీమతి బ్రిజ్‌లాలు నెహ్రూ సతీగారు

౩౦ నవంబరు, బుధవారం అఖిలభారత స్త్రీమహాసభ ఉపాధ్యక్షురాలగు మిసెస్ బ్రిజిలాలు నెహ్రూగారు, హైద్రాబాదుకు వచ్చినారు. వీరు శుక్రవారమువరకు మిసెస్ రుస్తుంజీ గారి అతిథులుగా నుండెదరు.

స్త్రీ సంబంధమైన ఉత్తమసంస్థలు దర్శించుటగూడ కార్యక్రమములో నున్నది.

క్షయరోగులకు చికిత్సాలయము

ము.షు.వ.ప్రభుత్వముగారి యూనహార్ల్యమున క్షయ రోగులకు చికిత్సాలయము స్థాపింపబడునని ౧౩౩౫ ఫ. లో ఆరోగ్యశాఖవారి రిపోర్టున ప్రకటన గావింపబడె. ఒక స్థలము గూడా ప్రభుత్వ కౌన్సిలయందు కంపబడె ను. ౧౨౦ రోగులకు స్థలముండుననియు, చికిత్సాలయము అతనూ. ౮౦౨ వేకరములనియు తెలుపబడెను.

స్థలము విషయములు

మొదట ముప్పైయిబడి లాకొనుండెం యా. ౧౨౦ రోగులకు కనుకు, ముఖ్యాధికారి సివిల్ సర్జన్ గ్రేడు ౧ఒక మునుషం పెండెంటు. (ఇంగ్లాండులో సర్టిఫికెటు ...వా తను రూ. ౧౦౦౦ సరకుండును. ఒక అసిస్టెంటు సర్జను ఇద్దరు నర్సు అసిస్టెంటు సర్జను లు ఒకలేడి అసిస్టెంటు. ఇంకా ౧౩౪ ఇతర ఉద్యోగులుందురు. ౧౩౪౭ ఫ. లో నాస్థలముగూడ కొలవబడెను. పైచికిత్సాలయ ని ర్మాణమునకై జూబిలి నిధినుండి గ్రాంటు లివ్వబడునని తెలియుచున్నది. ఈపనిని తుదముట్టించుటకు, ఆరోగ్యశాఖ నాజమగు కర్నల్ నార్మనువాకిరుగారు ప్రయత్నించుచున్నారు. అక్సే, వ్యాలర్సే, విద్యుచ్ఛక్తులతోగూడా చికిత్స చేయబడును.

స్థలము

విఖారాబాదునుండి ౧౪ మైల్ల దూరమున నున్న అనంతగిరికొండనే, పెస్ట్పాడు పేర్కొనబడెను. ముఖ్యముగా ఈ చికిత్సాలయమును హెచ్చింపవచ్చును. ఇందు, నవీన చికిత్సాపద్ధతుల వాడబడును.

మన బ్రాడ్కాస్టింగు యంత్రములు బొంబాయి చేరినవి

నైజాం ప్రభుత్వమువారి కొన్న బ్రాడ్కాస్టింగు యంత్రములు, బొంబాయికి వచ్చినవనియు, కొద్దిరోజులలో హైదరాబాదుకు రాగలవనియు తెలియుచున్నది.

టెలిఫోనుదొంగ

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు ౧౦ నై ౧౩౪౭ ఫ. ఎవరో ఒకడు, టెలిఫోనుద్వారమున ఆరోగ్యశాఖ అయ్యంగారితో నాంపల్లి యాగాలు ... టాజుగారితోను, తాను కోలుకొనుచున్నానని, క్షే. డా. అనుప్రధాన స్థాననియు, తన ప్రస్తుత అవాంతరాన్ని కల్పించేనని ... యును చేయవలయునని. చేప్ప, వారప్రాణిని సంభవించునవియు ... హైదరాబాదు ... (టి. జి.) అయ్యంగారును. ... వాగారమునకు చేర్చెను.

మొదట ఒక హిందూసేవకుతోవచ్చి ౩౫ రూపాయలు చేతికిచ్చి ... నారాయణ రాష్ట్రనాయకుడికిపోయి, అక్కడ ... ప్పుకొనుడు, రూపాయలు తీసికొనునప్పుడు. అయ్యంగారికన్న మనిషి ఒకడు అక్కడనే ఉండెను. పేరు సూచించుడున అనుమానించి చెప్పగా, అయ్యంగారు, స్వయముగా ఆసుపత్రి సర్జనుతోకలిసికొనెను. "నాదగ్గర రోగిలేదు నేజెప్పలేదని" జవాబందగనే పోలీసు ల సమాచారముల చెప్పిరి. నేరస్థుడుమాత్రము, ఇంకా చిక్కలేదు.

పరశురామ ప్రీతి

౧౦ నై హుసేని అలంవాడలోని ఒకఇంటికి నిప్పంటుకొనెను నిప్పుఆర్పుఇంజనుల ప్రయత్నమున అగ్ని చల్లార్పబడెను. ప్రాణనష్టమేమియు గాలేదు.

౧౩ నై. ౧౨ గంటలకు ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసరు ప్రొస్సోలరకు మెక్కంజీగారు, మెడికల్ కళాశాలకుపోయి అక్కడ పెస్కశాఖలను దర్శించిరి. విద్యార్థి సంఘములో కొందరిని స్కాలరు షీపులకంఢించి విచారించిరి.

ఫగర్ లాల్ నారాయణ్ జి అత్తరువ్యాపారము

మల్లికమార్కె హైదరాబాదు మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరు తైలములు, అగరువత్తీలు, సెంటుమొదలగునవి, చాయసబ్బులు, జర్ద, మొదలగునవి అమ్మబడును.

సంస్థాన సేనల సలహాదారుని రాక

గొరితరా సంస్థానము సైనిక సలహాదారుడగు, మేజరుజనరల్ మిల్సుగారు, హైదరాబాదుకువచ్చి ప్రభుత్వసైన్యమును, దర్శించిరి.

మనప్రభుత్వ సైన్యాధిపతులగు అజంజా బహదరుగారు ఫతేమైదానులోనివిహారమునకు మిలిటరీ క్లబులో మిల్సుగారికి విందొసగిరి. అం దు బాహాస్తు ౨౫౦ సైనికోద్యోగులు ఆహ్వానింపబడియుండిరి.

విమానపు టపాలపేళల మార్పు

మదు (కే. ఎల్.ఎం.) విమానపుతపాల కంపెని సర్వీసు వేళల మార్పుల వలన ఇకపై, హైదరాబాదునుండి కలకత్తా, మద్రాసు ... వారమునకు రెండుసార్లు. పోవును. ఉత్తర, మధ్యదేశముల్లాను. పోవునవి ఉదయంబున ౯గంటలకుకలిసి, కలకత్తా మదరు తపాల ఆఫీసుకు, బుధ. ఆదివారములందు. ౯గంటలకు చేరవలెను. హైదరాబాదు, ఇంకా టౌను సబ్ఆఫీసులలో ఉత్తరములు మొ॥ చేరుటకు, దినములు, సోమ, శుక్రవారములని నిర్ణయింపబడినవి.

టూర్నమెంట్లు, కప్పులు

"రాస్ మసూదుకప్" ఉపన్యాస పోటి శుక్రవారము (౨౨ నవంబరు) ౬ గంటలకు మెథొడిస్టుబాయేసు అసెంబ్లీ హాలులో జరుగలదు.

విషయము:- "సైన్సు అభివృద్ధి మన జీవితమును నశింపజేయునది కాదు"

బొరంగాబాదు సుబాలో విద్యాశాఖ పక్షమున. ౧౪వ వార్షిక టోర్నమెంట్లు, విద్యాశాఖాధ్యక్షుల, ౧౩నుండి ౨౦ వరకు జరుగును.

శ్రీ కృష్ణ భవన్ రెస్టారెంట్

పచ్చిమిరప ... అల్పాహారములు, ... భోజనము, ప్రయాణికులకు ... అన్నియు ... కె. యస్. కృష్ణయ్యరు ప్రొప్రయిటర్ కింగ్ కోఠిరోడ్డు ... [...]

ప్రకటన.

సమస్త జనులకు తెలియచేయుడ మేమిగా మనరాజ్యమునందు లోకులు చాలావరకు విలాయతిమునుగు నూనెను వాడుచున్నారు. దానివలన శరీరమున అనేకరోగములుత్పన్నము లగుచున్నవి గనుక మావద్దమంచి తెల్లనువ్వులనూనె సద్ధముచేసి చోకధరకు విక్రయించుచున్నాము. ఒకసారికొని చూచిన మీకే తెలియును.

తుల్ జారాం పాపాలాల్,
తేలి కిలుఖానా,
గౌసుమ్మా వాడీ, హైదరాబాదు.

కావలెను

హైదరాబాదు జిల్లాకు ప్రచారకు సంఘముకు మంచి సమర్థుడగు ఉపదేశ ప్రచారకుడు కావలెను. తెలుగు,ఉర్దు, హిందీభాషలు తెలిసినవారుగా నుండవలెను. దరఖాస్తు పెట్టుకొనుడు. స్వేచ్ఛా కొంచెము రితోకలిసి మాట్లాడుడు. యోగ్యతనుబట్టి జీతము యివ్వబడును.

మేనేజరు
మొజాం జాహీరోడ్డు
హైదరాబాదు దక్కన్

కావలెను.

తెలుగు, మహమ్మదీయ యువకులు మావ్యాపారమునకుజరుగుటకు కావలెను. సలహాలపకారము నడిచిన విజయము నమ్మకము. దరఖాస్తు పెట్టుకొనుడు ౫౦ పోష్టు బాక్సు నెం. రతా బొంబాయి. లేక

౫౦ ఆర్. నాల్ప్యన్నారావుగారు.
... వేంకటాద్రి...
... మొదలా...

అడ్వర్టైజ్‌మెంటు [illegible]

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H E H The Nizams Dominions

నా ? విశేషము
నిజాం రాష్ట్రములో వెలువడు
పత్రికలలో ఆంధ్రమున
[illegible]
[illegible] గోలకొండ
పత్రికలో ప్రకటనము

Vol. 10. | Thurday 21—11—1935 | No. 53

ఆంధ్రకవుల సమ్మేళనము

కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

౩౨ వ వార్షికోత్సవము

[స్వకీయ విలేఖరి]

హైదరాబాదు (ప్రత్యేక)

"సుల్తానుబజారులోని శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయముయొక్క ౩౨వ వార్షికోత్సవము గత ఆదివారమునాడు సాయంకాలము ఆ సంస్థయొక్క భవనమందు జరిగెను. సభ్యులును, ఇతరులును భవనము నిండ క్రిక్కిరిసియుండిరి.

మొట్టమొదట సభ్యులయొక్క సంపూర్ణ సమావేశములు జరిగెను. ఇందు అధ్యక్షులుగా స్థానికులైన శ్రీయుత వి. రంగధామనాయుడుగారు అధ్యక్షతవహించిరి. గత సంవత్సర కార్యదర్శియగు శ్రీయుత పెద్దినరసయ్యగారు ౩౧ ఆగస్టు ౧౯౩౫ తో పూర్తియైన సంవత్సరముయొక్క నివేదికను చదివి సభ్యులకు వినిపించిరి. నివేదికలోని ముఖ్యాంశములను ప్రత్యేకముగా [illegible] తెలిపెదము. ఇప్పటికి నివేదికాలములో గ్రంథ సంఖ్య [illegible] నుండి [illegible] వరకు పెంచబడినవియు, ఆ సంవత్సర ప్రారంభమున రూ. ౬౭౫-౮-౬ లు నిలువయుండ రూ. [illegible] లు ఖర్చుపోను సంవత్సరాంతమున రూ. ౧౧౧౧-౫-౧౧ నిలవ జేరినదియు గమనించిన చాలును.

తర్వాత క్రొత్త కార్యనిర్వాహక వర్గపు యెన్నికలు జరిగెను. యెన్నికలలో హాజరైన సభ్యులు చాల యుత్సాహముజూపిరి. ఈక్రిందివారు యెన్నుకొనబడినట్లు ప్రకటించబడెను.

అధ్యక్షులు

౧] రాజానాయని వేంకటరంగారావు బహద్దరుగారు

ఉపాధ్యక్షులు

పింగళి [illegible] రెడ్డిగారు
వేలూరు రంగధామనాయుడుగారు

కార్యదర్శి

ఆదిరాజు వీరభద్రరావుగారు

సహాయ కార్యదర్శి

కస్తూరి కిషన్‌రావుగారు

గ్రంథపాలకులు

బి. కృష్ణరావుగారు

[illegible] సభాసదులు

మా. హనుమంతరావుగారు
బూర్గుల రామకృష్ణారావుగారు
[illegible] ప్రగడ లక్ష్మీనారాయణగారు
సీతాకుమారిగారు
టి. వి. రామారావుగారు
కొండా [illegible] నరసింహారావుగారు
పెద్ది నరసయ్యగారు
ఇల్లెందల సీతారామరావుగారు
ఖండవల్లి లక్ష్మీరంజనముగారు

అతిథులు

[౧] [illegible] విశ్వనాథముగారు
[౨] [illegible] వాసుదేవరావుగారు

ఉత్సవము

సాయంత్రం ౬-౪ గంటలకు కవిభూషణ రాయప్రోలు సుబ్బారావు (ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాల తెలుగు ప్రొఫెసరు) గారి అధ్యక్షతన ఉత్సవము ప్రారంభమయ్యెను. అందరును నిలుచుండి ప్రార్థనము వినిరి. తర్వాత అధ్యక్షులవారు నవ్యకవితనుగూర్చి రెండు మాటలు ప్రశంసావాక్యములు చెప్పి కార్యక్రమము లోనికొనబడు "కవిసమ్మేళనము" నుపక్రమింపజేసిరి. ఆధునికకవులలో [illegible] పోవుచున్నదో కనిపెట్టుటకిది యుపకరించునదనియు, కవి తాను వ్రాసినపద్యములు తానే చదివినచో విన వచ్చునని [illegible] దరో యుండురనియు ప్రస్తుతకవిసమ్మేళనము [illegible] తీర్చుచున్నదనియు [illegible] చెప్పి, మొదట శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారిని హాస్యకవిత చదివి వినిపించుటకు ఆహ్వానించిరి.

కవి సమ్మేళనము

ప్రతాపరెడ్డిగారు మన ప్రాచీనాంధ్ర వాఙ్మయములో హాస్యరస ప్రధాన కావ్యములు తక్కువగానుండుటచే తాము హాస్యరసమునకు ప్రాముఖ్యము నిచ్చు గాడ్దెశ్వర స్తోత్రము వ్రాసియుంటినని చెప్పుచు దానిలో కొన్నిపద్యముల వినిపించిరి. తర్వాత "చిత్రగుప్తుని ఖాతా" యను కొన్ని పద్యములను వినిపించిరి. పిమ్మట ఖండవల్లి లక్ష్మీరంజనంగారు కవుల ఆశీఃపద్యములును, నందూరి కృష్ణమాచార్యులగారు విజయదశమి సందర్భమున ఆంధ్రులను విజయమునకు పురిగొల్పుటనుగూర్చియు, శ్రీమతి సీతాకుమారిగారు దీపావళీసందర్భమున స్త్రీలను మేల్కొల్పుటనుగూర్చియు తాము వ్రాసినపద్యములు చదివిరి. తర్వాత సరిపల్లి విశ్వనాథశాస్త్రిగారు లలితాశతకము [illegible] తారావళి, కోపవిలాసములను ముద్రిత గ్రంథములనుండియు, అముద్రిత గ్రంథము లవలినుండియు, మిత్రలేఖలనుండియు కొన్నిపద్యములను చదివివినిపించిరి. పిమ్మట టి. వి. రామారావుగారును, మరియొకరును, శ్రీమతి నడ్లకొండ యిందిరాదేవిగారును, శ్రీయుత బిదురు వెంకటశేషయ్యగారును, యింకొకరును, ఆళ్వారులక్ష్మీకాంతరావుగారును బూర్గుల రామకృష్ణారావుగారును తమతమపద్యములను చదివిరి. తర్వాత పి. సావిత్రమ్మగారును, నారాయణమూర్తిగారును, రంగారావుగారును, లక్ష్మణశాస్త్రిగారును, ఖాజాసాహెబుగారును తాము వ్రాసియుండిన తెలుగు పద్యములను కొన్నిటిని చదివి వినిపించిరి.

అప్పటికి తొమ్మిది గంటలు దాటుటచే ఆనాటి కవిసమ్మేళనకార్యక్రమమ్యముందే [illegible] విరమించబడెను.

* * * *

మరల మరునాడు సాయంకాలము స్థానిక మహావేశముయ్యెను. ఈరోజు పద్యకవులతో గాక గద్యకవులుకూడ తమతమ రచనలు జదివిరి.

హరిజనబాలుర హైస్కూల్లో చేరుట

ఉస్మానుపేట్ [illegible]

మదరాసు సంస్థానము క్రిందట హరిజన పాఠశాల నొకదానిని స్థాపించి సక్రమముగా నడుపుచున్నారు. నూతన సంవత్సరము (౧౯౩౫) ఆరంభించగనే నిరుపుని బాలకుని రెండవ (మూసిన) తరగతిలో చేర్చినారు. ఆ జగన్నాథ ప్రసాదుగారి ద్వితీయ పుత్రుండగు అమృతలాలుగారు ఇందు ఎక్కువశ్రద్ధ తీసుకొనుచున్నారు. ఇందు సంతోషింపవలసిన విషయమేమనగా ఒక సంవత్సర కాలములోనే విద్యార్థులను తయ్యారుచేసి హైస్కూల్లో చేర్చుటయు, ఇంకను నల్గురైదుగురు పిల్లలను చేర్చవలసియున్నదట. ఈ పాఠశాల చందాలద్వారా నడుపబడుచున్నది. కొంతమంది చందాలు సక్రమముగా నివ్వబటేరు, దయచేసి వెంటనే చందాలనిచ్చి మా ఉద్యమమును ప్రోత్సహింప ప్రార్థన. ఇట్లు విధేయుడు,

ఒక సభ్యుడు.

ఉపన్యాసము

ఆంధ్ర యువజనసంఘ కార్యదర్శులు యీక్రిందివిధముగా తెల్పుచున్నారు.—

ఆంధ్ర యువజనసంఘము పక్షమున, శుక్రవారము ౨౨-౧౧-౩౫ సాయంత్రము ౫-౩౦ ఘంటలకు శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయంలో ఉపన్యాసము జరుగును. విషయం అమెరికాదేశముల సాంఘిక జీవనము, ఉపన్యాసకులు, అధ్యక్షులు [illegible] మూర్తి గారు ఎం. ఏ [న్యాయవాది] అధ్యక్షులు [illegible] ఇ. సీతారామరావుగారు ఎం. ఏ.

సెలవులు

సర్ మహారాజా బహద్దరువారి ఆజ్ఞప్రకారము, గోలకొండ ఆఫీసులతాలూకాగల నవాబు మిర్ అహమద్ బహద్దరుగారి శలవు, [illegible] రోజుల నుండి [illegible] నెలలు, (అగావు జీతముపై) మంజూరు చేయబడెను.

మోత్కూరి మాణిక్యారావు గారు (స్వాదేశపు) బట్టకథ, వెంకటేశ్వరరావుగారు ఏకాంకరూపకము [సోదరుడు] బొల్లు కృష్ణమూర్తిగారు [స్వయంవరం] కథ, రంగధామనాయుడుగారు పద్యములు, మాడపాటి హనుమంతరావుపంతులుగారు పద్యములు, [illegible] రుగారు, పద్యములు, ప్రొఫెసరు సీతారాంరావుగారు చరిత్ర, గోపాలకృష్ణగారు గద్యపద్యములు, సత్యనారాయణమూర్తిగారు, పద్యములు, కృష్ణారావుగారు, వచనము, నందగిరివెంకటరావుగారు, [illegible] దేవిగారు పద్యములు, దుగ్గిరాల [illegible] గారు కథ, కృష్ణమాచార్యులుగారు [illegible] రామనర్సయ్యగారు, [హైదరాబాదు భోగ] పద్యం—చదివిరి

తుదకు అధ్యక్షునికి కృతజ్ఞతావందనములతో సభ ముగించబడెను.

రాత్రి కొన్ని నాటకభాగాలు ప్రదర్శింపబడెను.

రాకొండ [illegible] కలకు మరొకయేడు అధికారము

సర్ మహారాజా బహద్దరువారి ఆజ్ఞానుసారం, సాహెబు జాదా నవాబ్ [illegible] బహద్దరు హాయికోర్టులో జడ్జి, మిస్టర్ నెల్సన్ గారి ఉద్యోగకాలపరిమితి ౧, జనవరి ౧౯౩౬ నుండి ఒక సంవత్సరము పొడిగింపబడినది.

సర్ మహారాజాబహద్దరువారి ఆజ్ఞానుసారం [illegible] మరణించినందున ఖాళీయైన [illegible] స్థానము [illegible] నుండి, [illegible] సీ. బి. అయ్యంగారు నియమింపబడిరి.

మహారాజా బహద్దరుగారి ఆజ్ఞానుసారము నవాబు ఖాజా ఖాన బహద్దరుగారి స్టేటు ఉద్యోగములనుండి విరమింపజేయుటకు [illegible] దరఖాస్తు ననుసారం మా బహద్దరు [illegible] వారి ఎం. ఏ. ఎల్. ఎల్. బి గారికి అనుజ్ఞ ఇవ్వబడినది.

మహారాజా బహద్దర్ గారి ఆజ్ఞానుసారం, నవాబు ఖాజా ఖానబహద్దరువారి స్టేటులోని బెంగమల్ మున్సిఫ్ మున్సిఫు తీసివేయబడినందున ఆస్థానమున ఖాజి, ఫకీహార్డిన్ అహమదు బి. ఏ., ఎల్ ఎల్ బి గారు ఒక సంవత్సరముపరకు ద్వితీయదర్జా అధికారమునతో నియమింపబడిరి

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor: K. Balakrishna Reddy

ఉస్మానియా మెడికల్ పట్టములను బొంబాయి కౌన్సిలు ఒప్పుకొనుట

బొంబాయి మెడికల్ కౌన్సిలు ముందు "ఉస్మానియా విశ్వవిద్యాలయపు మెడికల్ అనగా ఎం. బి. బి. ఎస్., ఎల్. ఎం. ఎ. పట్టములను ఒప్పుకొనుటకై ప్రతిపాదనచేయబడెను. అందు ఉస్మానియా వారు, ఏ భాషలో విద్య నేర్పుదురు? ఉన్నత భాగములో అన్ని పుస్తకములు తర్జుమా చేయబడినవా? పాశ్చాత్య పదములనుగూడా అనువదించిరా? అను విమర్శ ప్రశ్నలకు, వాస్తవము (జబ్ అలీ పటేలు గారు సభయందు ఉన్నవారు) చెప్పి నేను స్వతః హైద్రాబాదునకు పోయి చూచితిని. మెడికల్ కాలేజి బాగానే ఉన్నదని చెప్పగా, కౌన్సిలు, ప్రతిపాదనను అంగీకరించినది.

ఉపకార వేతనములు

సర్ మహారాజా బహద్దరుగారి ఆజ్ఞ ప్రకారము ... బేగం గారి ప్రతిపాదనపై భువనగిరి తహసీలు ... కైమల్లా. డీ. న ఐదేండ్ల ఉపకారవేతనము పై పేరుజేయుట ... చేయబడెను

మ. ఘ. వ. నైజాంస్టేటురైల్వే

ప్రకటన

క్రిస్టమస్, క్రొత్తసంవత్సరపు శెలవులు 1935—36

చౌక రిటర్ను టిక్కెట్లు

1935 డిసెంబరు 13 శుక్రవారమునుంచి 1935 డిసెంబరు 31 మంగళవారమునకు (ఆ రెండురోజులను కలుపుకొని) ఈ రైల్వేపై ఒకటి, రెండు, మూడవతరగతి రిటర్ను టిక్కెట్లు లోకల్ బుక్కింగులోను, మరి బుక్కింగులో కూడ ఈ క్రింద చూపబడిన ఖరీదులకు టిక్కెట్లు యివ్వబడును:—

మొదటి, రెండవతరగతులు ...... ఒకతడవ పోవుటకగు ఛార్జియు, మరల దానిలో మూడవవంతును. (1⅓ ఛార్జి)

మూడవతరగతి (అన్ని బండ్లలో) ... ఒకతడవ పోవుటకగు ఛార్జియు, మరల దానిలో ముప్పాతికయు. (1¾ ఛార్జి)

ఛార్జీలు ఈ క్రిందివానికన్న తక్కువయుండకూడదు.

మొదటితరగతి	రూ. 16-13-0
రెండవ తరగతి	రూ. 8-7-0
మూడవ తరగతి (అన్ని బండ్లలో)	రూ. 3-3-0

ఈ రిటర్ను టిక్కెట్లు తీసుకొనువారు 1936 జనవరి 14 వ తేది అర్థరాత్రిలోగా తిరుగు ప్రయాణమును పూర్తి చేయవలెను.

ఇంకను యితర వివరములకును, యితర రైల్వేలలోని తగ్గింపు రేట్లకై స్టేషను మాస్టర్లనుగాని ఈ క్రింద సంతకముచేసినవారినిగాని విచారించుడు.

సికింద్రాబాదు,
18 నవంబరు, 1935

డి. బి. ప్రెవర్
ఛీఫ్ కమర్షియల్ మేనేజరు,
మరియు ఛీఫ్ ట్రాన్సు. సూపరింటెండెంటు
[ఆజ్ఞకలన]